విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్ ఆదివారం 13 ఏప్రిల్ 2025 పేజీలు : 5 వేల : 2.00


## వనజీవి రామయ్య మృతికి ప్రధాని మోదీ సంతాపం



జీవితాంతం మొక్కలు నాటుతూ వన జీవిగా పేరు తెచ్చుకున్న పద్మశ్రీ వనజీవి రామయ్య గుండెపోటుతో మరణించిన విషయం తెలిసిందే. అయితే ఆయన మరణ వార్త తెలుసుకున్న ప్రధాని నరేంద్ర మోదీ తన సోషల్ మీడియా అకౌంట్ ఎక్స్ వేదికగా సంతాపం తెలిపారు.మొక్కలు నాటి వాటిని జీవితాంతం రక్షించారు. రామయ్య కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి అంటూ పేర్కొన్నారు మోదీ. చెట్లను నాటి, వాటి రక్షణ కోసం వనజీవి రామయ్య తన జీవితాన్ని అంకితం చేశారని కొనియాడారు. వనజీవి రామయ్య కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన మోదీ.. రామయ్య అవిశ్రాంత కృషి.. ప్రకృతి పట్ల ప్రేమ, భవిష్యత్తు తరాల పట్ల బాధ్యతను తెలియజేస్తుందన్నారు.కాగా వనజీవి రామయ్య అంత్యక్రియలు రేపు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు వెల్లడించారు. జీవితాంతం మొక్కలు నాటి పెంచిన రామయ్య.. ఇంటి పేరునే వనజీవిగా మార్చుకున్నారు. కోటి మొక్కలు నాటి సరికొత్త చరిత్ర సృష్టించారు. వనజీవి రామయ్య మృతిపై పలువురు ప్రముఖులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు. చెట్ల ప్రేమికుడు రామయ్య మృతిపై ప్రధాని మోదీ సంతాపం తెలిపారు. చెట్లను నాటి, వాటి రక్షణ కోసం వనజీవి రామయ్య తన జీవితాన్ని అంకితం చేశారని కొనియాడారు. వనజీవి రామయ్య కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన మోదీ.. రామయ్య అవిశ్రాంత కృషి.. ప్రకృతి పట్ల ప్రేమ, భవిష్యత్తు తరాల పట్ల బాధ్యతను తెలియజేస్తుందన్నారు.


## 14న 'భూభారతి' ప్రజలకు అంకితం!



రెవెన్యూ వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు కొత్తగా తీసుకువచ్చిన భూ భారతి చట్టాన్ని ప్రజలకు అంకితం చేసే కార్యక్రమం ఈ నెల 14వ తేదీన అంబేద్కర్ జయంతి రోజున సాయంత్రం ఐదు గంటలకు సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా జరగనుందని తెలంగాణ రెవెన్యూ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. శుక్రవారం రోజు మణుగూరులోని పినపాక శాసనసభ్యులు క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ప్రభుత్వంలో ఏదైతే ఒక మైలురాయిగా పేదవాడికి కష్టంతో సంపాదించుకున్న భూములను భద్రత కల్పించే ఒక అద్భుతమైన భూభారతి చట్టం 2025 ని అన్ని జిల్లా కలెక్టర్లు రెవెన్యూ ఇన్స్పెక్టర్లను ఈ సభకి ఆహ్వానించి, రాష్ట్రంలోని మారుమూల ప్రాంతంలో ఉండే భూములను ఆసాములకు ద్వారా మనస్ఫూర్తిగా ఈ వేదిక ద్వారా ముఖ్యమంత్రి చేతులు మీదుగా ప్రారంభిస్తున్నామని ఆయన అన్నారు.ప్రభుత్వంపై ఎంతమంది, ఎన్ని శక్తులు, కుట్రలు కుతంత్రాలు పన్నిన ప్రజల దీవెనలు ఉన్నంతకాలం ఈ ప్రభుత్వాన్ని ఎవరు ఏమి చేయలేరని మంత్రి పొంగులేటి తెలిపారు. గత ప్రభుత్వం ధరణి ప్రవేశ పెట్టీ ఒక కోటి 57 లక్షల ఎకరాలను విదేశీ సంస్థలకు తాకట్టు పెట్టిందని విమర్శించారు. ధరణి మూడేళ్ల పాటు అమల్లో ఉన్న రూల్స్ ను రూపొందించలేదని.కాంగ్రెస్ పార్టీ తీసుకువచ్చిన భూభారతి చట్టానికి చట్టం రూపొందించిన అనతి కాలంలోనే రూల్స్ ను రూపొందించమని తెలిపారు. దీని ద్వారా చిన్న సమస్య కూడా క్షణాల్లో ప్రకారం అయ్యే అవకాశం ఉందని తెలిపారు.రెవెన్యూ వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు కొత్తగా తీసుకువచ్చిన భూ భారతి చట్టాన్ని ప్రజలకు అంకితం చేసే కార్యక్రమం ఈ నెల 14వ తేదీన అంబేద్కర్ జయంతి రోజున సాయంత్రం ఐదు గంటలకు సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా జరగనుందని తెలంగాణ రెవెన్యూ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. శుక్రవారం రోజు మణుగూరులోని పినపాక శాసనసభ్యులు క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.ఇందిరమ్మ ప్రభుత్వంలో ఏదైతే ఒక మైలురాయిగా పేదవాడికి కష్టంతో సంపాదించుకున్న భూములను భద్రత కల్పించే ఒక అద్భుతమైన భూభారతి చట్టం 2025 ని అన్ని జిల్లా కలెక్టర్లు రెవెన్యూ ఇన్స్పెక్టర్లను ఈ సభకి ఆహ్వానించి, రాష్ట్రంలోని మారుమూల ప్రాంతంలో ఉండే భూములను ఆసాములకు ద్వారా మనస్ఫూర్తిగా ఈ వేదిక ద్వారా ముఖ్యమంత్రి చేతులు మీదుగా ప్రారంభిస్తున్నామని ఆయన అన్నారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## తెలంగాణ అమర్నాథ్ సలేశ్వరం జాతరకు పోటెత్తిన భక్తులు




తెలంగాణ అమర్‌నాథ్‌గా ప్రసిద్ధి చెందిన సలేశ్వరం జాతరకు భక్తులు భారీగా తరలివచ్చారు. దీంతో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.చైత్ర పౌర్ణమి కావడంతో భక్తులు తాకిడి పెరిగింది. ప్రతి సంవత్సరం మూడు రోజులు జరిగే ఈ జాతరకు లక్షల సంఖ్యలో భక్తలు వస్తుంటారు. రేపటితో సలేశ్వరం జాతర ముగియనుంది. ద్వాదశ జ్యోతిర్లింగం శ్రీశైలం వెళ్లే దారిలో వట్వర్లపల్లిలోదక్షిణ భారతంలోనే పెద్దపులులకు ఆలవాలమైన నల్లమల అటవీ ప్రాంతంలో ఈ సలేశ్వరం కొలువై ఉంది. సలిలం అంటే నీరు. ఆ గంగమ్మను తన తలపై పెట్టుకున్న స్వామిగా ఇక్కడ సలిలేశ్వరుడిగా.. ఈ స్థలాన్ని సలేశ్వరంగా పిలుస్తారు. ఇక్కడ కొలువైన శివయ్యను లింగయ్యగా పిలుస్తారు. ఇక్కడికి వచ్చే భక్తులు.. వస్తున్నా... వస్తున్నా.. లింగమయ్యో అని భక్తులు ఆర్తితో ఆ స్వామి వారిని పిలుస్తూ దర్శనానికి బయలు దేరుతారు. అక్కడ స్వామి వారి గుడి ముందున్న గుండంలో స్నానం ఆచరించిన తర్వాత స్వామి వారిని దర్శనం చేసుకుంటారు.సలేశ్వరం యాత్ర ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి చేసుకోవాల్సి ఉంటుంది. కొండలు, గుట్టలు దాదాపు 4 గంటలు కాలినడకన ప్రయాణం చేస్తే కానీ స్వామి వారిని దర్శనం చేసుకోలేము. సలేశ్వరం యాత్రతో అటవి ప్రాంతం మొత్తం శివనామ స్మరణతో మారుమోగుతోంది. వస్తున్నాం.. వస్తున్నాం.. లింగమయ్య అనుకుంటూ కాలి నడకన స్వామి వారిదర్శనానికి బారులు తీరారు భక్తులు. స్వామి దర్శనం కోసం వచ్చేవారికి మంచి నీరు, వైద్య సదుపాయాలతో పాటు ఉచిత అన్నదానం, ఫలాలను అందజేస్తున్నారు. దైవ దర్శనానికి దాదాపు 2 గంటల నుంచి 4 గంటల సమయం పడుతుంది. సలేశ్వరం జాతరకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులను నడుపుతోంది.

## ఇల్లందకుంట బ్రహ్మోత్సవాల్లో భక్తుల కోసం చలివేంద్ర ప్రారంభం



**ఇల్లందకుంట,ఏప్రిల్ 12( మన వార్త ప్రతినిధి):**
అపర భద్రాద్రిగా పేరొందిన ఇల్లందకుంట శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవస్థానం లో నిర్వహించే రథోత్సవాలు,నాగబెల్లి ఉత్సవాల కోసం జమ్మికుంట జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో పదో తరగతి 1983– 84 బ్యాచ్ ఆధ్వర్యంలో భక్తుల కోసం చలివేంద్రాన్ని ఏర్పాటు చేయగా,జెడ్పి మాజీ చైర్పర్సన్ కనుమల్ల విజయ, దేవాలయ కమిటీ చైర్మన్ ఇంగ్లె రామారావు ప్రారంభించారు. జెడ్పి మాజీ చైర్పర్సన్ కనుమల విజయ మాట్లాడుతూ 1983– 84 10వ తరగతి జెడ్పి హెచ్ఎస్ బాలుర పాఠశాల జమ్మికుంట బాల్యమిత్రులు కరోనా సమయం నుంచి సామాజిక సేవలో పాల్గొంటున్నారని తెలిపారు.గత ఐదు సంవత్సరాలుగా ఇల్లంతకుంట సీతారాముల బ్రహ్మోత్సవాలకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి భక్తులకు సేవలు చేయడం అభినందనీయమన్నారు. దేవాలయ కమిటీ చైర్మన్ రామారావు మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల సందర్భంగా నాలుగు రోజులపాటు భక్తులకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి నీటి సౌకర్యాన్ని కల్పిస్తున్న బాల్య మిత్రుల సేవా సమితి చేయూ తను అభినందించారు. అనంతరం బాల్య మిత్రుల సేవా సమితి అధ్యక్షులు మొకిరాల సంపత్ రావు మాట్లాడుతూ 40 ఏళ్ల క్రితం పదవ తరగతి చదువుకున్న మిత్రులమంతా కలసి బాల్య మిత్రుల సేవాసమితి ఏర్పాటు చేసుకొని గత ఐదు సంవత్సరాలుగా సామాజిక సేవలో పాల్గొంటున్నామని ఈ కార్యక్రమంలో ఇల్లందకుంట రామాలయంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రతి సంవత్సరం చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి వేలాది భక్తులకు నీటి సౌకర్యాన్ని కల్పిస్తున్నామన్నారు. బాల్య మిత్రుల చేయుతతో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని, తమకు మొదటి నుంచి సహకరిస్తున్న జెడ్పి మాజీ చైర్పర్సన్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ఈవో కే సుధాకర్, ఆలయ కమిటీ డైరెక్టర్లు, బాల్య మిత్రుల సేవాసమితి అధ్యక్షులు మొకిరాల సంపత్ రావు, ప్రధాన కార్యదర్శి మంద వెంక రెడ్డి, కోశాధికారి డి. సంపత్, బాల్యమితుల సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మొత్కులగూడెం లో జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ పాదయాత్ర




**జమ్మికుంట, ఏప్రిల్ 12( మన వార్త ప్రతినిధి):**
జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ పాదయాత్ర నిర్వహించారు. జమ్మికుంట అంబేద్కర్ చౌరస్తా లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి ( మోత్కులగూడెం ) 9,10, 11 వార్డులలో పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమం లో జమ్మికుంట పట్టణ అధ్యక్షులు సుంకరి రమేష్,కాంగ్రెస్ పార్టీ బ్లాక్–బి అధ్యక్షులు మోలుగూరి సదయ్య, జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ గూడెపు సారంగపాని,జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ వై స్. చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, మాజి సర్పంచ్ పొనగంటి మల్లయ్య, టౌన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు పూదరి రేణుక–శివకుమార్,మండల యూత్ అధ్యక్షులు బూడిగే శ్రీకాంత్, మాజి కౌన్సెలర్ పొనగంటి రామ్, బిట్ల మోహన్,సాయిని రవి, నాగేందర్, పొనగంటి రవీందర్, ఎగ్గని శ్రీనివాస్, నరిగే సుమన్, పొనగంటి విష్ణువర్ధన్, తోట స్వప్న,మోలుగురి సతీష్, నాగేంద్ర చారీ, ఉడుగుల మల్లయ్య,ఫిషర్ మెన్ రాష్ట్ర కార్యదర్శి రాకేష్, రాజాకొమురయ్య,పొనగంటి కుమార్,ముద్దామాళ్ళ రవి, దొడ్డె సదానందం, చందుపషా, మడిపల్లి అశోక్, తిరుపతి శ్రీనివాస్, దేశిని శ్రీనివాస్, పాతకాల అనిల్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ ప్రజాప్రతినిధులు,జమ్మికుంట పట్టణ,మండల,మరియు,మహిళా కాంగ్రెస్,అనుబంధ సంఘాల కార్యకర్తలు, ఎన్ ఎస్ యూ ఐ యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎస్సి, ఎస్టీ, బీ సీ సెల్, కిసాన్ సెల్ నాయకులు , కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# శేరిపల్లిలో హనుమాన్ జయంతి వేడుకలు



**నార్సింగి(మన వార్తా ప్రతినిధి నరేందర్) ఏప్రిల్ 12**

నార్సింగ్ మండలం షేర్ పల్లి గ్రామంలో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు హనుమాన్ జయంతిని పురస్కరించుకొని వేల పండితులు సాయి శర్మ ఆధ్వర్యంలో గౌరీ పూజ, గణపతి పూజ, స్వామివారికి పంచామృతాలతో అభిషేకం, సింధూర, పుష్పాలతో అలంకరణ పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు, అనంతరం ఆలయ పూజారి సాయి శర్మ మాట్లాడుతూ హనుమాన్ జయంతి సందర్భంగా దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించుకోవడం జరిగిందని, మహిళలంతా కలిసి గంట హారతి అనే నూతన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, స్వామి వారి కృప కటాక్షాలతో ఈ గ్రామ ప్రజలతో పాటు పరిసర ప్రాంత ప్రజలంతా కూడా సుఖసంతోషాలతో ఉండాలని వారు స్వామివారిని కోరుకున్నట్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు వెంకటస్వామి గౌడ్, సభ్యులు వెంకటేశం, అరుణ్ యాదవ్, నవీన్ కుమార్, శ్రీనివాస్, రాజశేఖర్, రాజు, ప్రతాప్, నవీన్, చంద్రం, శ్రీరాం సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు నెలలుగా వేతనాలు రాక సపాయి కార్మికుల భిక్షాటన



**చేగుంట(మన వార్తా ప్రతినిధి నరేందర్)ఏప్రిల్ 12**

గత నాలుగు నెలలుగా సఫాయి కార్మికులకు జీతాలు రాక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు చేగుంట మండలం వడియారం గ్రామంలో గత రెండు రోజులుగా సఫాయి కార్మికులు విధుల్లోకి వెళ్లకుండా గాంధీ చౌరస్తా వద్ద నిరసన వ్యక్తం చేశారు. అనంతరం గ్రామంలో సఫాయి కార్మికులు బిక్షాటన చేస్తూ తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నాలుగు నెలలుగా తమకు వేతనాలు రాక కుటుంబం గడవలేకపోతుందని, ప్రభుత్వం వెంటనే జీతాలు చెల్లించాలని కోరారు, జీతాలు రాకపోవడంతో వీధుల్లోకి రాకపోతే సంబంధిత పంచాయతీ కార్యదర్శులు తమపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని జీతం లేకుండా ఎలా పనిచేస్తామని వారు ఆవేద వ్యక్తం చేశారు. వెంకట్ గౌడ్ మాట్లాడుతూ గత మూడు రోజులుగా గ్రామంలో సఫాయి కార్మికులు విధుల్లోకి రాకపోవడంతో చెత్తాచెదారం గ్రామంలో పేరుకుపోయిందని ప్రభుత్వం వెంటనే స్పందించి వారికి వేతనాలు చెల్లించే విధంగా చూడాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో సఫాయి కార్మికులు బండారి పెద్దరాములు, బండారి కృష్ణ, దాసంచంద్రం, వెల్దుర్తి ఎల్లం, రవి, స్వామి, తదితరులు పాల్గొన్నారు.


# వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్



**వేములవాడ , ఏప్రిల్ 12 (మన వార్త ప్రతినిధి నందు రావు)**

వేములవాడ రూరల్ మండలం ఎదురుగట్ల గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ప్రభుత్వ విప్ కు ఆలయ కమిటి సభ్యులు,అర్చకులు పూర్ణకుంభతో స్వాగతం పలికారు, స్వామి వారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.


# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



**నిజాంపేట(మన వార్తా ప్రతినిధి నరేందర్) ఏప్రిల్ 12**

నిజాంపేట మండల కేంద్రంలో శనివారం హనుమాన్ జయంతిని పురస్కరించుకొని స్థానిక హనుమాన్ దేవాలయంలో శ్రీరామ్ దళ్ యూత్ ఆధ్వర్యంలో హనుమాన్ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించి జయంతి వేడుకలను ఘనంగా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూహిందువుల ఆరాధ్య దైవమైనటువంటి హనుమాన్ జయంతిని పురస్కరించుకొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించామన్నారు. గ్రామంలోభక్తి పార్వశం పెంపొందించేందుకుఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని. నిన్నటి రోజున అయ్యప్ప స్వామి జన్మదినం సందర్భంగాస్వామివారికి అభిషేక కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఆ స్వామివారి కృపా కటాక్షాలతో గ్రామ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని పాడిపంటలు సుభిక్షంగా పండాలని వేడుకున్నామన్నారు. గ్రామ ప్రజలందరికీహనుమాన్ జయం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ దళ్ యూత్ సభ్యులు రంజిత్ గౌడ్,వెల్దుర్తి వెంకటేష్ గౌడ్,చెర్వి రాల చంద్రశేఖర్,వినయ్ గౌడ్, మనోహర్,స్వామి, వెల్దుర్తి శ్రీకాంత్ గౌడ్,పన్యాల వెంకట్ రెడ్డి,చంద్రకాంత్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# నవవధువు వివాహానికి పుస్తే మట్టెలు అందజేసిన గోలి సంతోష్



**గజ్వేల్ ఏప్రిల్ 12 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో శనివారం నవ వధువు వివాహానికి పుస్తే మట్టెలు, చీర సారే, అందజేసిన లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ గోలి సంతోష్ మమత దంపతులు ఈ సందర్భంగా గోలి సంతోష్ మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవ అని వివిధ సేవ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా మర్కుక్ మండలం చేబర్తి గ్రామానికి చెందిన వెంకటేష్ లీలవ్వ దంపతుల కోడలు కుమారుని వివాహానికి పుస్తే మట్టెలు అందజేయడం జరిగిందని,సేవా చేయడంలో తృప్తి ఉంటుందని ప్రతి ఒక్కరూ సేవా భావం కలిగి ఉండాలని అన్నారు

# ఉపాధి పనులు పరిశీలించి కూలీలతో కలిసి గడ్డపార చేతబట్టిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**రామాయంపేట (మన వార్తా ప్రతినిధి నరేందర్) ఏప్రిల్ 12**

రామాయంపేట మండలం పర్వతాపూర్ గ్రామంలో కొనసాగుతున్న ఉపాధి పనులను మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు, ఉపాధి హామీ పథకం పనులు చేసేందుకు పెద్ద ఎత్తున కూలీలకు మొబిలైజేషన్ చేయాలని అధికారులను ఆదేశించారు అటవీ ప్రాంతంలో నడుస్తున్న ఉపాధి పనులను పర్యవేక్షించేందుకు సుమారు రెండు కిలోమీటర్లు కాలినడకన వెళ్లి ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలు చేస్తున్న ట్రంచ్ పనులను పరిశీలించారు, ఉపాధి కూలీలతో గడ్డపారతో కూలి పనులు చేస్తూ కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు, పర్వతాపూర్ గ్రామంలో 160 మంది కూలీ పనులు చేస్తున్నారని ఎండాకాలం దృష్ట్యా వారికి పనివేళలు ఉదయం ఏడు గంటల నుంచి 11 గంటల వరకు పని కల్పిస్తున్నట్లు, ఐదు మీటర్ల పొడవు ఒక మీటర్ వెడల్పు తో పని చేస్తున్నారని, ఈజీఎస్ అధికారులు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కు వివరించారు, ఉపాధి పనులు చేపట్టిన ప్రాంతంలో తాగునీరు, నీడ, తదితర మౌలిక వసతుల కల్పనపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు, వడదెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, శరీరం నిర్జలీకరణ కు గురికాకుండా స్వచ్ఛమైన తాగునీరు తీసుకోవాలని, ఓఆర్ఎస్ నీటిని క్రమం తప్పకుండా తాగాలని, నిరంతరం అప్రమత్తంగా ఉండాలని కూలీలకు సూచించారు, ఉపాధి కూలీలు తీసిన ట్రెంచ్ ను స్వయంగా టేప్ తో కొలత చేసి సంతృప్తి వ్యక్తం చేశారు, ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ఆర్థిక సంవత్సరం ప్రారంభం లో ఉన్నామని ఉపాధి హామీ పథకం పనులు పెద్ద ఎత్తున చేపట్టేందుకు కూలీలకు మోబిలైజ్ చేయాలని ఎంపీడీవో ను ఆదేశించారు, ఈ మూడు నెలలు అత్యంత కీలకమని అన్ని రిజిస్టర్లను స్పష్టంగా నిబంధనలకు అనుగుణంగా సక్రమంగా నిర్వహించాలని, పనుల పురోగతికి సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు నవీకరించాలని, అధికారులను ఆదేశించారు, ఈ కార్యక్రమంలో ఎంపీడీవో షాజులోద్దీన్, పంచాయతీ కార్యదర్శి వరలక్ష్మి, ఏపీవో శంకర్, టెక్నికల్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కబడ్డీ క్రీడా పోటీలు



**గజ్వేల్ ఏప్రిల్ 12 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**

మహనీయుల జయంతోత్సవాల సందర్భంగా ఆర్ అండ్ ఆర్ కాలనీ ఎర్రవల్లి గ్రామంలో అంబేద్కర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా కబడ్డీ చాంపియన్షిప్ ట్రోఫీ పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి ఈ పోటీల్లో పురుషుల విభాగంలో సిద్దిపేట జిల్లా స్థాయి 26మండాలాలు నుండి క్లబ్ టీంలు, మహిళా విభాగంలో రాష్ట్ర స్థాయిలో పది జిల్లాల నుండి ఆహ్వానిత కబడ్డీ జట్లు పాల్గొన్నాయి ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, మరియు సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్ సీ సంతోష్ కుమార్ గజ్వేల్ మాజీ జడ్పీటీసీ పంగా మల్లేశం, సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కుంటనోళ్ళ శివ కుమార్ పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శరీర ధృఢత్వం , కలుగుతుందని, యువత క్రీడల్లో రాణించాలని అన్నారు, ఈ కార్యక్రమం అంబేద్కర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆకారం లక్ష్మణ్, గౌరవ అధ్యక్షులు సుంచు యాదగిరి, ఆర్ అండ్ ఆర్ కాలనీ కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు గూడూరి నవీన్ కుమార్, ప్రధాన కార్యదర్శి గుడూరి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

# తల్లితండ్రుల జ్ఞాపకార్థం ఉచిత మినరల్ వాటర్ ప్లాంటును ప్రారంభించిన మాజీ సర్పంచ్ అశోక్




**నార్సింగి (మన వార్తా ప్రతినిధి నరేందర్) ఏప్రిల్ 12**

నార్సింగి తాజా మాజీ సర్పంచ్ ఎర్రం అశోక్ తన ఇంటి వద్ద తన తల్లిదండ్రులు అయిన కీ.శే యెర్ర అన్నమ్మ గుండయ్య, భార్య యెర్ర%శీ% సరళ జ్ఞాపకార్త%శీ% ప్రజలకు మంచి తాగునీరు అందించాలని ఉద్దేశంతో ఉచిత మినరల్ వాటర్ సరఫరా ను ఆయన ప్రారంభించారు. మాజీ సర్పంచ్ యెర్ర%శీ% అశోక్ మాట్లాడుతూ స్వర్గస్తులైన తన వారి ఆత్మ శాంతి కోసం ప్రజల కు ఉచిత మినరల్ వాటర్ ను పంపిణీ చేయడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. వేసవికాలం దృష్టిలో పెట్టుకొని గ్రామస్తులకు మంచి తాగునీరు అందించాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని ఆయన తెలిపారు, ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ ఎర్రం అశోక్ కుటుంబ సభ్యులు సంతోష్, ఆనంద్, అమర్, తో పాటు నాయకులు మల్లేశం గౌడ్, చంద్ర శేఖర్, వెంకటేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో నిమ్మరసం పంపిణీ




**గజ్వేల్ ఏప్రిల్ 12 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ అంగడిపేట హనుమాన్ దేవాలయం వద్ద శనివారం వాసవి క్లబ్ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ అధ్యక్షుడు జగ్గయ్యగారి శేఖర్, వాసవి క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో నిమ్మరసం పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ గోలి సంతోష్, అయ్యప్ప దేవాలయం కమిటీ అధ్యక్షుడు ఎర్రం శ్రీనివాస్ మాట్లాడుతూ అందరికీ హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు వాసవి క్లబ్ సేవలు అభినందనీయమని, సమాజ సేవలో ముందు వరుసలో నిలుస్తున్న వాసవి క్లబ్ సభ్యులను అభినందించారు, అనంతరం వాసవి క్లబ్ అధ్యక్షుడు జగ్గయ్య గారిశేఖర్ మాట్లాడుతూ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా హనుమాన్ జయంతి సందర్భంగా నిమ్మరసం అందజేయడం జరిగిందని ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి హనుమాన్ స్వామి కరుణాకటాక్షాలు ఉంటాయని అన్నారు ఈ కార్యక్రమంలో గంగిశెట్టి వెంకటేశం, సిద్ధి నవీన్, నోముల మహేందర్, కైలాస ప్రశాంత్, ఉమేష్,లక్ష్మణ్,ప్రసాద్, ఉప్పల చంద్ర శేఖర్, గందే సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళ శక్తి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం...



**-ఎలాంటి సమస్యలు రాకుండా ధాన్యం కొనుగోలు చేయాలి...**

**చందుర్తి మండలం ఏప్రిల్ 12 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)**

చందుర్తి మండలం కిష్టంపేట గ్రామం లో ఇందిరా మహిళ శక్తి ధాన్యం కొనుగోలు కేంద్రం వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ నిర్ణయం మేరకు మహిళా సంఘాలకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఎలాంటి సమస్యలు రాకుండా ధాన్యం కొనుగోలు చేయాలని అన్నారు. ప్రభుత్వ ఆకాంక్ష మేరకు మహిళా సంఘాల ద్వారా వరి ధాన్యం కొనుగోళ్లను ఏర్పాటు చేయడం జరుగుతున్నదని తెలిపారు. మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలనే ఉద్దేశ్యం తో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందన్నారు.జిల్లాలో వరి ధాన్యం కోతలు ప్రారంభం అయ్యాయని, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసి అవసరమైన పరికరాలు క్యాలీపర్స్, టార్పాలిన్, తూకం యంత్రాలు, తేమ కొలిచే యంత్రం, తదితర పరికరాలతో పాటు కేంద్రంలో త్రాగునీరు, వేసవి దృష్ట్యా నీడ ఏర్పాటు,తదితర ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ముందు ముందు వడగళ్ల వానలు పడే ఆస్కారం ఉంటుందని, టార్పాలిన్ కవర్ లను సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు.అనంతరం కిష్టంపేట గ్రామానికి చెందిన కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి రాసిన కవితల పుస్తకం ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నేను రాసిన పుస్తకం ఆవిష్కరణ చేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.



## హనుమాన్ భక్తులకు బట్టర్ మిల్క్ అరటి పళ్ళు మరియు మినరల్ వాటర్ అందజేత



**–ముఖ్య అతిథిగా పాల్గొన్న వేములవాడ టౌన్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్...**

**వేములవాడ ఏప్రిల్ 12 (మన వార్త ప్రతినిధి దెబ్బటి ప్రవీణ్)** మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో శనివారం రోజున సంకట వీర విమోచన భక్త వీరాంజనేయ స్వామి జాతర సందర్భంగా అగ్రహారానికి సుదూర ప్రాంతాల నుండి విచ్చేసిన భక్తులకు బట్టర్ మిల్క్ అరటి పళ్ళు మరియు చల్లని మినరల్ వాటర్ అందజేయడం జరిగిందని ట్రస్టు నిర్వాహకులు ట్రస్టు మధు మహేష్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు డాక్టర్ బెజ్జంకి రవీందర్, వొడ్యాల వేణు, పాత సంతోష్, పసుల శ్రీనివాస్, గొండ ప్రసాద్ చిన్నారులు పాత సహస్ర, ఋషీకేశ్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్రహారం శ్రీ ఆంజనేయ స్వామిని దర్శించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**వేములవాడ , ఏప్రిల్ 12 (మన వార్త ప్రతినిధి నందు రావు)** హనుమాన్ జయంతి సందర్భంగా వేములవాడ అర్బన్ మండలం అగ్రహారం శ్రీ ఆంజనేయ స్వామి దర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్. ఘన స్వాగతం పలికిన ఆలయ ఈఓ నాగరపు శ్రీనివాస్, వేదో ఆశీర్వచనం అందజేసిన ఆలయ అర్చకులు. ప్రభుత్వ విప్ మాట్లాడుతూ, ప్రజలందరికీ హనుమాన్ జయంతి శుభాకాంక్షలు, నేడు అగ్రహారం జోడ అంజనేయ స్వామి వారిని దర్శించడ%శీ% జరిగింది. ఈ నెల 4 తేది నుండి ఆలయంలో స్వామి వారి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. మన రాష్ట్రంలో హనుమాన్ ఆలయం లేని గ్రామాలు లేవు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చర్యలు. గతంలో ఎమ్మెల్యే గా కాకున్నా ప్రతి ఏటా ఆలయానికి వచ్చి స్వామి వారిని దర్శించుకునేవాడిని. అంజన్న ఆలయ అభివృద్ధి కి కృషి. ఆలయ అధికారులు, అంజన్న భక్తుల సూచనల మేరకు సమగ్ర కార్యాచరణ రూపొందించడం జరుగుతుంది.

## రాజీవ్ యువ వికాసం దరఖాస్తు గడువు పెంచాలి



**–ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మంద అనిల్ కుమార్...**

**ఇల్లంతకుంట ఏప్రిల్ 12 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు):** రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉపాధి కోసం నూతనంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తు తేదీని మరో వారం రోజులు పొడిగించి కుల ఆదాయ ధ్రువీకరణ సర్టిఫికెట్లు త్వరగా వచ్చేలా చూడాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మంద అనిల్ కుమార్ శనివారం రోజున ఒక ప్రకటనలో తెలియజేశారు. అర్హులైన నిరుద్యోగ యువతకు ఈ పథకాన్ని పూర్తిస్థాయిలో అండగా నిలిచేలా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని డిమాండ్ చేశారు. రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తు చేసుకోవటానికి కుల ఆదాయ ధ్రువీకరణ పత్రల కోసం నిరుద్యోగులు తీవ్రంగా రోజులు తరబడి ఇబ్బంది పడుతూ తహసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారని ఇప్పటికే లక్షల మంది దరఖాస్తు చేసుకోగా చేసుకోవడానికి ప్రయత్నిస్తున్న వారు ఇంకా లక్షల్లో ఉన్నారని తెలిపారు. దీన్ని బట్టి చూస్తే నిరుద్యోగ సమస్య ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేని వారు ఎంత ఉన్నారు అర్థమవుతుందన్నారు. నిరుద్యోగులకు దాదాపు పది రోజులైనా గాని ధ్రువీకరణ పత్రాలు రావడంలేదని ఇదేమిటని తహసిల్దార్ కార్యాలయంలో అడిగితే సాఫ్ట్వేర్ ఇబ్బంది ఉందని సమయం పడుతుందని చెప్పడంతో దరఖాస్తు చేసుకోవాలన్న నిరుద్యోగులకు తీవ్ర ఇబ్బంది జరుగుతుందన్నారు. కొన్ని బ్యాంకుల కి ఈ పథకం అనుసంధానం ఉన్న నేపథ్యంలో కొత్త బ్యాంక్ అకౌంట్ లు తీయడానికి సమయం పడుతుందని దరఖాస్తుల స్వీకరణకు ఈనెల 14 వరకు చివరి తేదీ ఉండడంతో నిరుద్యోగులు తహసిల్దార్ కార్యాలయాల వద్ద బ్యాంకుల వద్ద ధ్రువీకరణ పత్రాల కోసం పడిగాపులు కాస్తున్నారని తరచూ సర్వర్ డౌన్ సాంకేతిక సమస్యలు తలెత్తడంతో రోజుల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు వరుసగా నేటి నుంచి మూడు రోజులపాటు బ్యాంకు సెలవుల దృష్ట్యా ప్రభుత్వం ఈ సమస్యలన్నిటిని దృష్టిలో పెట్టుకొని ఇంకో వచ్చే వారం రోజులపాటు దరఖాస్తు తేదీని పొడిగించాలని కోరారు.

## ఆదివారం ఉదయం విద్యుత్తు అంతరాయం



**జహీరాబాద్, ఏప్రిల్ 12 (మన వార్తా):** నేడు ఆదివారం ఉదయం సుమారు మూడు గంటలపాటు విద్యుత్తు అంతరాయం ఉంటుందని విద్యుత్తు జహీరాబాద్ డివిజన్ ఇంజనీరు ఏ లక్ష్మి నారాయణ ఓ ప్రకటనలో తెలిపారు. తేది 13 ఆదివారం ఉదయం 7 గంటల 30 నిమిషముల నుండి 10 గంటల వరకు జహీరాబాద్ 132 కేవి సబ్ స్టేషన్ లో విద్యుత్తు మరమ్మత్తు లు ఉన్నందున అట్టి సమయంలో విద్యుత్ నిలిపివేయబడునని తెలిపారు. ఝరాసంఘం, న్యాల్కల్, రాయికోడ్ మండల ప్రాంతాలతో పాటు జహీరాబాద్ పట్టణ ప్రాంతం మినహాయించి అన్ని గ్రామాలలో విద్యుత్తు నిలిపివేయబడునని పేర్కొన్నారు.

## బీఆర్ఎస్ రజతోత్సవ సభకు తరలి రావాలని ఎమ్మెల్యే పిలుపు

**జహీరాబాద్, ఏప్రిల్ 12 (మన వార్తా):** ఈ నెల 27 న ఎల్కతుర్తి లో జరిగే సభను జయప్రదం చేయాలని జహీరాబాద్ ఎమ్మెల్యే కె మాణిక్ రావు పిలుపు ఇచ్చారు. శనివారం ఎస్ఎస్ ఫంక్షన్ హాల్ లో కోహిర్ మండల పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. బీఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభ రాష్ట్రంలో కనీవినీ ఎరుగని రీతిలో జరుగుతుందని, పది లక్షల మంది తో జరిగే సభకు ప్రతి గ్రామం నుండి పార్టీ కార్యకర్తలు బయలుదేరి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజి మార్కెట్ చైర్మన్ రామకృష్ణ రెడ్డి, కొహిర్, జహీరాబాద్, మొగుడంపల్లి, ఝరాసంఘం మండలాల పార్టీ అధ్యక్షులు నర్సింలు, తట్టు నారాయణ, సంజీవ్ రెడ్డి, వెంకటేశం, జహీరాబాద్ పట్టణ మాజీ అధ్యక్షులు మొహిద్దీన్, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు బండి మోహన్, కేతకీ ఆలయ మాజీ చైర్మన్ నర్సింహా గౌడ్, సీనియర్ నాయకులు ఖలీం, కొహిర్ పట్టణ అధ్యక్షులు ఇఫ్తేకార్, నాయకులు మిథున్ రాజ్, రవికిరణ్, నర్సింలు, మొలయ్య, రమేష్, సంపత్, విఠల్ రెడ్డి, నర్సింహా రెడ్డి, రామకృష్ణ బంటు తదితరులు పాల్గొన్నారు.

## ఆపద సమయంలో రక్తదానం చేసిన మేమున్నాము స్వచ్ఛంద సేవాసంస్థ సభ్యుడు సుంకరి నరేష్



**కొడిమ్యాల:మన వార్త ప్రతినిధి ఏప్రిల్ 12**

వేములవాడ రూరల్ మండలం అచ్చన్న పల్లి గ్రామానికి చెందిన శీలం శివకుమార్ రోడ్డు ప్రమాదం లో గాయపడగా ఆపరేషన్ నిమిత్తం రక్తం అవసరం వుంది అని మేమున్నాం స్వచ్చందా సేవా సంస్థ అధ్యక్షులు మొగిలిపాలెం శ్రీనివాస్ గారిని కోరగా సంస్థ సభ్యులు సుంకరి నరేష్ గారిని కరీంనగర్ భద్రకాళి హాస్పిటల్ పంపించి రక్తదానం చేయడం జరిగింది రక్తదానం చేసిన సుంకరి నరేష్ గారిని సంస్థ అధ్యక్షులు మొగిలిపాలెం శ్రీనివాస్ పెషేంట్ కుటుంబ సభ్యులు మరియు పలువురు అభినందించారు.

## ఏప్రిల్ 17న పార్ట్ టైం అధ్యాపకుల చలో సెక్రటేరియట్ ను విజయవంతం చేయాలి



**హనుమకొండ ఏప్రిల్ 12(మనవార్త ప్రతినిధి):** యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో శనివారం కేయూ పార్ట్ టైం అధ్యాపకుల సంఘం నిర్వహించిన సమావేశంలో అధ్యక్షుడు డాక్టర్ వై రాంబాబు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 12 యూనివర్సిటీలలో పనిచేస్తున్న 900మంది పార్ట్ టైం అధ్యాపకులు ఏప్రిల్ 17న చలో సెక్రటేరియట్ అనే కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా వివిధ యూనివర్సిటీల లో పని చేస్తున్న పార్ట్ టైం అధ్యాపకులకు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టబోయే ప్రత్యక్ష రిక్రూట్మెంట్ ఉద్యోగాలలో పార్ట్ టైం అధ్యాపకులను అంతర్గత అభ్యర్థులుగా గుర్తించి ఉద్యోగాలలో వెయిటేజ్ ఇవ్వాలన్నారు. పార్ట్ టైం అధ్యాపకులకు జాబ్ సెక్యూరిటీ ఇచ్చిన తర్వాత నే రిక్రూట్మెంట్ చేయాలన్నారు. అర్హత కలిగిన పార్ట్ టైం అధ్యాపకులకు కాంట్రాక్ట్ అధ్యాపకులుగా ప్రమోషన్ ఇవ్వాలన్నారు. జీవో నెంబర్ 21 లోని మార్గదర్శకాలలో కొన్ని మార్పులు చేయాలని కోరారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగాలకు అర్హత పీజీ కాబట్టి పీజీకి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. డిగ్రీకి ఇచ్చిన 8 మార్కులను తీసివేసి పీహెచ్డీకి కలిపి మొత్తం 30 మార్కులను యూజీసీ మార్గదర్శకాల మేరకు పీహెచ్డీ కే ఇవ్వాలని కోరారు. జెఆర్ఎఫ్,యు జి సి నెట్, స్లేట్, సెట్ మరియు ఎంఫిల్ డిగ్రీ ల కు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. జీవో నంబర్ 21 లో పేర్కొన్న విధంగా ఏ మరియు బి సెక్షన్ ల లో వచ్చిన మార్కులను కలిపి 1: 30 నిష్పత్తి రేషియోలో నూతన రిక్రూట్మెంట్ లో పార్ట్ టైం అధ్యాపకులకు ఇంటర్వ్యూలో అర్హత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమములో డాక్టర్ రమేష్, డాక్టర్ శ్రీధర్, డాక్టర్ సంజీవ్,డాక్టర్ లక్ష్మణ్, డాక్టర్ రాజు,డాక్టర్ మాధవి, డాక్టర్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమం



**వేములవాడ ఏప్రిల్ 12 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)**

వేములవాడ పట్టణంలోని పాత కూరగాయల మార్కెట్ మంటప హనుమాన్ దేవాలయం వద్ద కీర్తి శేషులు మురం శెట్టి ప్రసాద్ వారి కుమార్ లు శ్రీనివాస్, రాజు ఆధ్వర్యంలో హనుమాన్ జయంతిసందర్భంగాఅన్నదానకార్యక్రమంనిర్వహించడం జరిగింది. ఈ అన్నదాన కార్యక్రమం ప్రతి సంవత్సరం హనుమాన్ జయంతి సందర్భంగా గత 30 సంవత్సరాల నుండి ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారని అక్కడ ఉన్నటువంటి అతని మిత్రులు తెలియజేశారు. అనంతరం రాజుకు పట్టణ ఆర్యవైశ్య సభ్యులు శాలువాతో సన్మానం చేశారు పట్టణ ఆర్యవైశ్య సభ్యులు మాట్లాడుతూ ఈ అన్నదాన కార్యక్రమానికి పట్టణ ఆర్య వైశ్యులు, హనుమాన్ స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో వస్తారని వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేస్తామనితెలిపారుఈకార్యక్రమంలోజిల్లా అధ్యక్షులు బుస్స దశరథం, నఘుబోతు రవీందర్, కట్కూరి శ్రీనివాస్, కముటాల హనుమాన్లు, దైత కుమార్, చికోటి ప్రకాశం, కటకం అశోక్, చకినాల అశోక్, ఎర్ర శ్రీనివాస్, బాశెట్టి రాజేందర్, రాజేందర్, దొంతుల శ్రీనివాస్, కముటాల శ్రీనివాస్, వంగళ కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణ మనందరి బాధ్యత...



**–మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి.**

**ఇల్లంతకుంట ఏప్రిల్ 12 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు):** ఇల్లంతకుంట మండలంలోని కందికట్కూర్ గ్రామంలో కాంగ్రెస్ నేత మండల ఇన్చార్జ్ సూర దేవరాజు ఆధ్వర్యంలో శనివారం రోజున నిర్వహించిన జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో బాగంగా చేపట్టిన రాజ్యంగా పరిరక్షణ యాత్రలో మానకొండూర్ నియోజకవర్గం అధికార ప్రతినిధి పసుల వెంకటీ నాయకులు,గ్రామస్థులు పాల్గొన్నారు. కందికట్కూరు గ్రామంలో పార్టీ జెండాను ఆవిష్కరించి గ్రామస్థులతో ప్రతిజ్ఞ చేయించిన కాంగ్రెస్ లీడర్లు. అంబేద్కర్ వారసత్వం,విలువలను కాపాడటానికి దేశవ్యాప్తంగా గ్రామాలు,మండలంలో ఐక్యత సాధించడానికి ఈ పాదయాత్ర నిర్వహిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి అన్నారు. పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్ను,రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అవమానించిందని ఆరోపణ రాజ్యాంగం ప్రకారం ప్రజాస్వామ్య వ్యవస్థలను కాపాడుతూ పాలన చేయాల్సిన పాలకులు నేడు వ్యవస్థలను నాశనం చేస్తున్నారని మండిపడ్డ నాయకులు రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆలోచనలను కాపాడుకుంటూ జై బాపు,జై భీమ్,జై సంవిదాన్ నినాదంతో ఉద్యమిద్దామని పిలుపునిచ్చారు. రాజ్యాంగాన్ని విచ్చినం చేయాలన్న బీజేపీ కుట్రలను తిప్పికొట్టాల్సిన బాధ్యత అందరిపై ఉందని వెల్లడి. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటిలకు అమలు చేస్తూ సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తుందనీ మాట్లాడిన నేతలు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో దోపిడే ధ్యేయంగా సాగిన పాలనలో ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారని,కాంగ్రెస్ ప్రజా పాలనలో ప్రజలంతా సంతోషంగా ఉన్నారని వెల్లడి. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వంలో సంక్షేమం,అభివృద్ధి జోడెద్దుల బండిలా పరుగులు పెడుతున్నాయని తెలిపిన లీడర్లు. ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండి ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని పేర్కొన్న నేతలు. ఈ కార్యక్రమంలో మండల మాజీ ఎంపీపీలు ఉట్కూరు వెంకటరమణారెడ్డి,గుడిసె ఐలయ్య,రాష్ట్ర కిసాన్ సెల్ కార్యదర్శి పాశం రాజేందర్ రెడ్డి,బైరెడ్డి మహేందర్ రెడ్డి,మహిళా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వెలిశాల జ్యోతి,మైనార్టీ మండల పార్టీ అధ్యక్షులు ఎండి జమాల్,యాస తిరుపతి,కిషోర్ గౌడ్,అమర్ గౌడ్,గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బిగుళ్ళ విజయ్,మాజీ ఎంపిటీసీలు మాజీ సర్పంచ్లు అన్ని గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## రంగారెడ్డి జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గా బసేటి కార్తీక్



**ఉప్పల్, ఏప్రిల్ 12, మన వార్త**

రంగారెడ్డి జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ లో జరిగిన ఎన్నికలలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా బసేటి కార్తీక్ భారీ మెజారిటీతో గెలుపొందారు. మొత్తం 2329 ఓట్లు పోలవగా సగానికి పైగా 1469 ఓట్లు బసేటి కార్తీక్ కు మద్దతుగా పోలయ్యాయి. ఈ సందర్భంగా బసేటి కార్తీక్ మాట్లాడుతూ ఇంత భారీ మెజారిటీతో గెలిపించిన న్యాయవాదులు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి, వారి సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. న్యాయవాదులు బసేటి కార్తీక్ ను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## యాదగిరిపల్లి చౌరస్తాలో రోడ్డు పనులను ప్రారంభించిన ప్రభుత్వ విప్



**-ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య...**
**యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ / 12 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణం యాదగిరిపల్లి చౌరస్తాలో రోడ్డు బాగో లేక కొన్ని రోజులుగా ప్రజలు వాహన దారులు , పాదాచార్యులు అనేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితిని చూసి శనివారం రోజు ఉదయం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య , అధికారులు కాంట్రాక్టర్లతో మాట్లాడి వెంటనే రోడ్డు మరమ్మతులను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల , పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వార్డు ప్రజలు పాల్గొన్నారు. స్థానిక శాసన సభ్యులు బీర్ల ఆయిలయ్య స్పందించి రోడ్డు మరమ్మతులు ప్రారంభించినందుకు ప్రభుత్వ విప్ కు యాదగిరిపల్లి ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## చేగుంటలో ఘనంగా హనుమాన్ శోభాయాత్ర



**చేగుంట (మన వార్తా ప్రతినిధి నరేందర్) ఏప్రిల్ 12**

చేగుంట మండల కేంద్రంలో విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. చేగుంట పంచముఖ హనుమాన్ దేవాలయం నుండి బస్టాండ్ వరకు గాంధీ చౌరస్తా నుండి మెదక్ రోడ్డు వరకు మెదక్ చౌరస్తా నుండి రామాయంపేట చౌరస్తా వరకు గ్రామంలోని వివిధ పురవీధుల గుండా భాజా భజంత్రీలతో హనుమాన్ విగ్రహ ఊరేగింపు హనుమాన్ శోభయాత్ర నిర్వహించారు. శోభాయాత్రలో చేగుంట ఎస్సై చైతన్యకుమార్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## విద్యార్థిని,చితకబాదిన గురువు...



**గంభీరావుపేట ఏప్రిల్ 12 మన వార్త ప్రతినిధి**

మండల కేంద్రంలో ప్రాథమిక పాఠశాల గాంధీ స్కూల్లో, ఒకటో తరగతి, ఊళ్లో పెద్దమ్మ పండుగ ఉండడం వల్ల ఎగ్జామ్ రాయలేకపోయాడు చదువుతున్న , పిల్లవాణ్ణి, చితకబాదిన ఘటన కేజీ టు పీజీ ఆవరణలో ఉన్నటువంటి ప్రాథమిక పాఠశాల గాంధీ స్కూల్లో చోటుచేసుకుంది, తల్లిదండ్రులు మాందా రమేష్, తల్లి జ్యోతి తెలిపిన వివరాల ప్రకారం ఒకటో తరగతి చదువుతున్న లావన్ సాయి అనే పిల్లవాణ్ణి అతి దారుణంగా కొట్టాడని వెంటనే దేవరాజు అనే ఉపాధ్యాయుని సస్పెండ్ చేయాలని పిల్లవాని తల్లిదండ్రులు కోరారు, ఇట్టి విషయంపై ఎంఈఓ గంగారాం ను వివరణ కోరగా, పిల్లవాణ్ణి కొట్టింది నిజమేనని, దీనిపైన మా పై అధికారులకు నివేదిక సమర్పిస్తానని చెప్పారు.

## ఫోన్ మాట్లాడతామని సెల్ ఫోన్ తీసుకొని ఉడాయించిన యువకులు

**-వెంబడించిన ఆర్టీసీ డ్రైవర్...**
**శంకరపట్నం:ఎప్రిల్12(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామంలో శుక్రవారం అర్ధరాత్రి ఫోన్ మాట్లాడతామని ఆర్టీసీ డ్రైవర్ సెల్ ఫోన్ తీసుకొని యువకులు ఉడాయించిన సంఘటన వెలుగు చూసింది. శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామానికి చెందిన నరహరి సాయి రెడ్డి (కోరుట్ల) మెట్పల్లి డిపోలో ఆర్టీసీ డ్రైవర్ గా విధులు నిర్వహిస్తున్నాడు. విధులు ముగించుకొని శుక్రవారం అర్ధరాత్రి ఇంటికి నడుచుకుంటూ వస్తుండగా.. మొలంగూర్ గ్రామంలో ముగ్గురు యువకులు ఆర్టీసీ డ్రైవర్ సాయి రెడ్డికి తారసపడ్డారు.ఫోన్ చేసుకుంటామని సాయి రెడ్డి వద్దనున్న సెల్ ఫోన్ తీసుకొని ఫోన్లో మాట్లాడినట్టు నటించిన యువకులు మోటార్ సైకిల్ పై ఉడాయించారు.దీంతో సమీపంలోని ఇంటికి వెళ్లి తన మోటార్ సైకిల్ తో సెల్ ఫోన్ తో పరారైన యువకులను వెంబడించి జమ్మికుంటలో పట్టుకున్నాడు.వెయ్యి రూపాయలు ఇస్తే సెల్ ఫోన్ ఇస్తామని ఆ యువకులు తేల్చి చెప్పాడు.దీంతో డబ్బులు ఇవ్వలేనంటూ ఆర్టీసీ డ్రైవర్ సాయి రెడ్డి స్పష్టం చేశాడు.కాగా ఇంట్లో బ్యాగ్ పెట్టి హడావిడిగా మోటార్ సైకిల్ పై వెళ్లిన సాయి రెడ్డి కోసం తన భార్య రజిని సాయి రెడ్డి ఫోన్ కు ఫోన్ చేయగా ఎంతకూ ఫోన్ లిఫ్ట్ చేయలేదు.దీంతో కంగారు పడ్డ సదరు మహిళ 100 నెంబర్ కు డయల్ చేసింది.కాగా పోలీసులు స్పందించలేదు అయితే సాయి రెడ్డి వారిని వెంబడించి జమ్మికుంటలో సదరు యువకులను పట్టుకున్నాడు.అయినప్పటికీ డబ్బులు ఇవ్వలేదని సాకుతో జమ్మికుంటలో సాయిరెడ్డి కళ్ళు గప్పి ముగ్గురు యువకులు పరారయ్యారు. శనివారం కేశవపట్నం పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేస్తే జమ్మికుంటలో ఇవ్వాలని ఇక్కడి పోలీసులు సూచించారు.జమ్మికుంట పోలీసులు కూడా ఫిర్యాదు తీసుకోకపోవడంతో ఆయన సీసీ ఫుటేజ్ లను సేకరించాడు.కాగా ఫోన్ చేసుకుంటామని ఫోన్ తో ఉడాయించిన ముగ్గురు యువకులను పట్టుకొని సెల్ ఫోన్ ఇప్పించాలని బాధితుడు కోరుతున్నాడు.

## అమేఘా కేఫ్ ప్రారంభం...



**శంకరపట్నం:ఎప్రిల్12 (మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

శంకరపట్నం మండల కేంద్రంలో శుక్రవారం ఆమేఘా కేఫ్ నిర్వాహకులు మార్క నితీష్,గొడిశాల వంశీలు నూతన కేఫ్ ను ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేశవపట్నం ఎస్సై కొత్తపెల్లి రవి, టీపీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ గౌడ్ లు హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా బత్తిని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. సామాన్య మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన,రుచికరమైన టీ, స్నాక్స్ అందించడమే ఆమేఘా యజమాన్యం లక్షణం అన్నారు.ఈ కార్యక్రమంలో గొడిశాల రాజ కొమురయ్య,గొడిశాల తిరుపతి,వివిధ పార్టీల మండల అధ్యక్షులు,మాజీ సర్పంచులు,మాజీ ప్రజాప్రతినిధులు,నాయకులు పాల్గొన్నారు.

## స్వర్ణగిరి క్షేత్రపాలకుడైన కార్యసిద్ధి హనుమంతుడికి నవ కలశ మహా క్షీరాభిషేకం



**27 అడుగుల హనుమంతుడికి 1 లక్ష తమలపాకుల అర్చన.**
**సీతా లక్ష్మణ సమేత శ్రీ రామ చంద్రుడికి హనుమంత వాహన సేవ.**
**శోభాయమానంగా శ్రీవారి వసంతోత్సవ సేవ.**
**కన్నుల పండుగగా శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నిత్య కళ్యాణోత్సవం.**
**యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ / 12 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి తిరుమల శ్రీ స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో శనివారం రోజు ఉదయం సుప్రభాత సేవతో మొదలుకొని రాత్రి ఏకాంత సేవ వరకు పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు తెలిపారు. నేటి ఉదయం 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు. ఉదయం 6 గంటలకు అలంకార ప్రియుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి అర్చక స్వాములు మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య సుగంధ భరితమైన పుష్ప మాలలతో తోమాల సేవను నయన మనోహరంగా నిర్వహించారుఉదయం 7 గంటలకు స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు.స్వర్ణగిరి దివ్యక్షేత్రం లో శ్రీ అష్టలక్ష్మి మండపంలో శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పంచామృతములు , పసుపు , సుగంధ ద్రవ్యాలతో వసంతోత్సవ సేవను శోభాయ మానంగా నిర్వహించడం జరిగింది. అనంతరం అర్చక స్వాములు కర్పూర మంగళహారతులను సమర్పించారు. స్వర్ణగిరి క్షేత్రం హనుమాన్ విజయోత్సవ కార్యక్రమంలో భాగంగా ఉదయం 9 గంటలకు క్షేత్ర పాలకుడైన కార్యసిద్ధి హనుమాన్ సన్నిధి యందు విశేష నవ కలశ పూర్వక పంచామృతాభిషేకం నిర్వహించారు. అనంతరం 27 అడుగుల కార్యసిద్ధి హనుమంతు మూల విరాట్ మూర్తికి మహా క్షీరాభిషేకం లక్ష తమలపాకులతో అర్చన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు , మానేపల్లి మురళీకృష్ణ , మానేపల్లి గోపి కృష్ణ దంపతులు కుటుంబం సమేతంగా పాల్గొన్నారు. జై శ్రీ రామ్ నినాదలతో స్వర్ణగిరి క్షేత్రం మార్మోగిపోయింది. అనంతరం స్వామివారిని మాడవీధులలో విహరిస్తూ భక్తుల గోవింద నామాలతో తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారు జాజ్వల్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమివ్వగా ఆలయ అర్చకులు వేదమంత్రోచ్ఛారణలతో శ్రీ స్వామివారికి మంగళహారతులను సమర్పించారు. భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు. ఈరోజు స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు తెలిపారు.

## అంబేద్కర్ జగ్జీవన్ రామ్ విగ్రహాలను ఆవిష్కరించిన ప్రభుత్వ విప్



**-ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య..**
**యాదాద్రి భువనగిరి జిల్లా ఎప్రిల్ / 12 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం బొందుగుల గ్రామంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబెద్కర్ , బాబు జగ్జీవన్ రామ్ గార్ల విగ్రహాలను ప్రభుత్వ విప , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య , ఆలేరు మాజీ శాసనసభ్యులు మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులుతో కలిసి. ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అంబెద్కర్ , జగ్జీవన్ రామ్ విగ్రహాలను ఆవిష్కరించి..పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత , భారత రత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ , బడుగు బలహీన వర్గాల గొంతుక స్వాతంత్ర్య సమర యోధుడు ఉత్తమ పార్లమెంటరియంగా , ఉపప్రదనిగా , భారత దేశానికి సేవలందించిన బాబు జగ్జీవన్ రామ్ విగ్రహలను బొందుగుల గ్రామంలో ఇంత ఘనంగా ఆవిష్కరించుకోవడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. కుల మత ప్రాంతాలకు అతీతంగా రాజ్యాంగ ఫలాలు అందరికీ అందాలన్న మహనీయుల ఆశయ సాధనకు అందరం కృషి చేయాలన్నారు. అట్టడుగు వర్గాలకు సమాన హక్కుల కోసం కాంగ్రెస్ పార్టీ దేశ వ్యాప్తంగా జై భీమ్ జై బాపు జై సంవిధాన్ కార్యక్రమన్నీ చేపట్టిందన్నారు.అదేవిధంగా ఓ బిడ్డగా ఆదరించి అత్యధిక మెజార్టీతో గెలిపించిన బోందుగుల్ల గ్రామాన్ని దత్తత తీసుకొని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తానన్నారు. తపాస్ పల్లి , రిజర్వాయర్ నుండి బొందుగుల గ్రామానికి నీళ్లు తీసుకొని వచ్చారని రాబోయే రోజుల్లో కూడా రాజపేట మండలంలోని మల్ల గూడెం చెరువు నుండి రాజపేట మండలంలోని అన్ని చెరువులకు నీరు అందించి రాజపేట మండలాన్ని సస్యశ్యామలం చేస్తానని ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో రాజాపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో ఘనంగా వీర హనుమాన్ శోభాయాత్ర



**యాదాద్రి భువనగిరి జిల్లా ఎప్రిల్ / 12 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ ఆధ్వర్యంలో శనివారం రోజు వీర హనుమాన్ విజయాత్ర శోభయాత్ర అంగరంగ వైభవంగా ఘనంగా భువనగిరి పెరుమాండ్ల హనుమాన్ దేవాలయం నుండి ప్రారంభమై భువనగిరి పట్టణంలో పురవీధుల గుండా తిరిగి జగదేవపూర్ రోడ్డులో గల అంజనాద్రి హనుమాన్ దేవాలయంలో సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. ఈ సందర్భంగా ముఖ్య వక్తగా విచ్చేసిన హనుమాన్ కథ ప్రవక్త సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ అడికే కార్తీక్ మాట్లాడుతూ హిందూ సమాజంపై రకరకాలుగా జరుగుతున్న దాడులను హిందూ వ్యతిరేక శక్తులను ఎదుర్కొని తిప్పికొట్టే విధంగా యువకులు సిద్ధంగా ఉండాలని హిందూ సమాజంపై దాడి చేస్తే ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదని హెచ్చరించారు. హిందువులందరూ సనాతన ధర్మాన్ని పాటిస్తూ మత మార్పిడులు లవ్ జిహాద్ లను గోహత్యలను జరగకుండా అప్రమత్తంగా ఉండి తిప్పికొట్టాలని , హిందువులు ఒక శక్తిగా సమాజంలో ముందుకెళ్లి దేశరక్షణ ధర్మరక్షణలో యువత ముందుండాలని పిలుపునిచ్చారు. శోభయాత్ర సందర్భంగా భువనగిరి డిసిపి ఆకాంక్ష్ యాదవ్ ప్రారంభస్థలం పెరుమాండ్ల హనుమాన్ దేవాలయం హాజరై పూజలు నిర్వహించారు. బజరంగ్దళ్ యాదాద్రి జిల్లా కన్వీనర్ భరత్ కుమార్ మాట్లాడుతూ వీరత్వం విశ్వరూపం చూపుదాం పౌరుషం పరాక్రమం ప్రదర్శించుదాం అని నినాదంతో చేపట్టిన వీర హనుమాన్ విజయ యాత్రను యువకుల శక్తి ప్రదర్శనతో విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ బైక్ ర్యాలీలో యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ భువనగిరి జిల్లా అధ్యక్షులు పోత్నక్ రాఘవేందర్ , వర్కింగ్ ప్రెసిడెంట్ పోల శ్రీనివాస్ గుప్తా , భువనగిరి జిల్లా కార్యదర్శి సుక్కల శ్రీశైలం యాదవ్ , జిల్లా కోశాధికారి చామ రవీందర్ , మాతృశక్తి యాదాద్రి జిల్లా కన్వీనర్ అరుణ జ్యోతి , ఉపాధ్యక్షులు పసునూరి మనోహర్ , సామాజిక సమరసత కన్వీనర్ కేమోజు మల్లికార్జున చారి , లీగల్ సెల్ కన్వీనర్ సాల్వేరు వేణు , సత్సంగ్ ప్రముఖ్ పెద్ద గాని శ్రీనివాస్ , పట్టణ అధ్యక్షులు కందికొండ సహదేవ్ , భువనగిరి అంజయ్య , అర్చక పురోహిత జిల్లా ఆకుల అనిల్ , వల్లబోజు సతీష్ , రెడ్డబోయిన బాలరాజు , వివిధ ప్రఖండల అధ్యక్ష కార్యదర్శులు బజరంగ్దళ్ సహ సంయోజక్ మార్క శ్రవణ్ , నగర సంయోజక్ నవీన్ , బజరంగ్దళ్ కార్యకర్తలు భాను , అక్షయ్ , అవినాష్ , పూస శ్రీనివాస్ కుచ్చుల గోపి , అరుణ్ కుచ్చుల రాఖి ఆర్ఎస్ఎస్ బజరంగ్దళ్ హిందువాహిని ఏబీవీపీ ముఖ్య కార్యకర్తలు వివిధ రాజకీయ పార్టీల ముఖ్య నేతలు హిందూ బంధువులు తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొన్న మాజీ కౌన్సిలర్



**గజ్వేల్ ఏప్రిల్ 12, (మన వార్త ప్రతినిధి జీ మురళి)** సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో హనుమాన్ జయంతి సందర్భంగా హనుమాన్ శోభాయాత్రలో పాల్గొన్నా మాజీ కౌన్సిలర్ గోపాల్ రెడ్డి ,క్యాసారం మైపాల్ రెడ్డి, గాడి పల్లి అనుప్, ,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హనుమంతుని పుట్టినరోజు సందర్భంగా ఆయనకు అంకితం చేసే వేడుక. ప్రతి సంవత్సరం ఈ రోజు చైత్ర మాసం పౌర్ణమి రోజున జరుపుకుంటారు జై బోలో హనుమాన్‌కి, జైశ్రీ రాం' అంటూ భక్తుల ఆధ్యాత్మిక నినాదాలు, యువత ఉత్సాహంతో శనివారం నిర్వహించే హనుమాన్ జయంతికి కార్యక్రమంలో పాల్గొన్నవారు.శ్రీను, కొట్టాల యాదగిరి, బొగ్గుల సురేష్, రాము గౌడ్, నరేష్, ఎల్ రమణ, యాదగిరి, పేర్ల శ్రీనివాస్,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు అని అన్నారు.

## మల్లాపూర్ అంగన్‌వాడీ కేంద్రం లో పోషణ పక్ష పక్వడ కార్యక్రమాలు



**వేములవాడ ఏప్రిల్ 12 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినీపల్లి మండలం మల్లాపూర్ అంగన్వాడి కేంద్రంలో బోయినపల్లి మండలం కొదురుపాక సెక్టర్ సూపర్వైజర్ శంకరమ్మ ఆధ్వర్యంలో ఘనంగా పోషణ మాస పక్వాడ కార్యక్రమం నిర్వహించారు ఈనెల 8 నుండి 22 తారీకు వరకు పోషణ మాస ఉత్సవాలు ఉంటాయని అందులో భాగంగానే పోషణ పదార్థాలు తీసుకోవాలని అని పరిశుభ్రత పైనా తల్లులకు అవగాహన కల్పించారు మరియు గర్భిణీ స్త్రీలకు బాలాంతలకు తీసుకునే పోషణహకారాల గురించి తెలిపారు అంగన్వాడి కేంద్రాలలో ప్రత్యేకమైన పోషణాకారాలు ఆహారం అందిస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమం లో మల్లాపూర్ అంగన్వాడి టీచర్ అరుంధతి ఆయాలు హెల్త్ సిబ్బంది సూపర్వైజర్లు ఉమా కళావతి ఏఎన్ఎం పుష్పలత సులోసన ఆశ వర్కర్ శారద గర్భిణీలు బాలింతలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## మోడీ దిష్టిబొమ్మ దహనం



**కాజిపేట్ ఏప్రిల్ 12(మనవార్త ప్రతినిధి ):** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 43వ డివిజన్ పరిధి లోని నాయుడు పంప్ జంక్షన్ నందు వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కేఆర్ దిలీప్ రాజ్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం పెట్రోల్ ,గ్యాస్ ధరల పెంపు పై నిరసన మోడీ దిష్టిబొమ్మను దహనం చేసే కార్యక్రమంలో పాల్గొన్న వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా, మండల, డివిజన్, గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం లబ్దిదారుల ఇంట్లో భోజనం చేసిన మంత్రి



**వరంగల్ ఏప్రిల్ 12(మనవార్త ప్రతినిధి ):** శనివారం వరంగల్ నగరం బల్దియా పరిధిలోని 12 డివిజన్ దేశాయిపేట లో శనివారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సన్న బియ్యం లబ్ధిదారుడు పూర్ణచందర్ ఇంట్లో భోజన కార్యక్రమంలో పాల్గొని సహా పంక్తి భోజనం చేసిన రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాకాడే పాల్గొన్నారు.

## హనుమాన్ శోభాయాత్రను పరిశీలించిన వరంగల్ సిపీ



**వరంగల్ ఏప్రిల్ 12(మనవార్త ప్రతినిధి ):** హనుమాన్ జయంతి పర్వదినం వేళ రంగశాయి పేట్ నుండి ప్రారంభమైన హనుమాన్ శోభాయాత్రకు సంబందించిన పోలీస్ బందోబస్త్ ఏర్పాట్లను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ క్షేత్ర స్థాయిలో పరిశీలన చేశారు. ఈ సందర్భంగా యాత్ర సజావుగా కొనసాగేందుకు తీసుకోవాల్సిన చర్యలపై పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులకు పలు సూచనలు చేయడంతో పాటు ట్రాఫిక్ సమస్యలు రాకుండా తీసుకోవాల్సిన చర్యలపై సీపీ ట్రాఫిక్ అధికారులకు వివరించారు.

## ఘనంగా చలో బస్తి కార్యక్రమం..

**జమ్మికుంట, ఏప్రిల్ 12( మన వార్త ప్రతినిధి):**
భారతీయ జనతా పార్టీ జమ్మికుంట పట్టణ శాఖ ఆధ్వర్యంలో కొత్తపల్లి 16 వార్డ్ లో చలో బస్తి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఏప్రిల్ 6న భాజపా పార్టీ 45 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి పిలుపుమేరకు చలో బస్తి అనే కార్యక్రమాన్ని జమ్మికుంట మున్సిపాలిటీ పరిధి 16 వ వార్డ్ లో వార్డ్ బూత్ అధ్యక్షులు పుల్లూరి ప్రశాంత్ ఆధ్వర్యంలో ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు మరియు మాజీ పట్టణ అధ్యక్షులు జీడి మలేష్ కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన పథకాలు మరియు బీమా పాలసీ వివరాలు, ముద్ర లోన్, విశ్వకర్మ యోజన, ఉజ్వల పథకం ఇలా తదితర ముఖ్యమైన అంశాలను ప్రజలకు అవగాహన కల్పించి మాట్లాడడం జరిగింది. అనంతరం బూత్ అధ్యక్షుని ఇంట్లో తేనీరు మరియు సంధ్యాకాల అల్పాహారం భుజించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి పల్లపు రవి ఎస్సీ మోర్చా అధ్యక్షులు శనిగరపు రవి, ఇటుకల స్వరూప, గర్రెపల్లి నిరూపరాణి, బూరుగుపల్లి రామ్ రాచ పెల్లి ప్రశాంత్ కేశ స్వరూప,, శ్రీవర్తి అఖిల్, బోడికల విజయ్ ,కవ్వంపల్లి రాజేందర్ మరియు వార్డ్ కమిటీ మెంబర్స్ శివసాయి, మహేష్, శ్రీనాథ్, రాజు, అరుణ్, మింటు, అంజి, అఖిల్, నరేందర్ తదితర సభ్యులు పాల్గొన్నారు.

## క్రీడల్లో గెలుపు ఓటములు సహజం..



**ఇల్లంతకుంట ఏప్రిల్ 12 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు ):**
ఇల్లంతకుంట మండల కేంద్రంలోని యువత ఏర్పాటు చేసిన టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ పోటీల ముగింపు కార్యక్రమానికి మాజీ ఎంపీటీసీ వోగ్గు నర్సయ్య యాదవ్,యువజన సంఘం అధ్యక్షుడు ఉప్పల అమరేందర్,స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు మామిడి రాజు పాల్గొని శనివారం రోజున ఫైనల్ లో గెలిచిన విజేతలకు,రన్నర్ జట్టుల బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని యువత సన్మార్గంలో ప్రయాణించాలని,చెడు వ్యసనాలకు బానిస కావద్దన్నారు. అనంతరం స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు మామిడి రాజు మాట్లాడుతూ యువత ముఖ్యంగా గంజాయి డ్రగ్స్ ఆన్లైన్ గేమ్లకు దూరంగా ఉండాలని అప్పుడే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. అనంతరం క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్లో విజేతగా నిలిచిన ఉమ్మడి జిల్లా ఎలగందుల,తంగళ్ళపల్లి జట్లుగా గెలవడం జరిగిందన్నారు. ఈ జట్లలో మొదటి బహుమతి ఎలగందుల జట్టుకు యువజన సంఘం అధ్యక్షుడు ఉప్పల అమరేందర్ 20వేల రూపాయలు నగదును అందజేశారు. రెండో జట్టుగా టోర్నీలో రన్నర్ గా నిలిచిన తంగళ్ళపల్లి జట్టుకు మాజీ ఎంపీటీసీ ఒగ్గు నరసయ్య 10వేల రూపాయలు నగదు అందజేశారు. ఈ రెండు జట్లకు క్రీడాకారులకు బహుమతులను షీల్డ్ లను స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు మామిడి రాజు అందజేశారు. ఈ కార్యక్రమంలో కునబోయిన బాలరాజు,కొత్త శ్రీనివాస్ రెడ్డి,గొడుగు నరసయ్య,అంతగిరి వినయ్,తిప్పారపు శ్రవణ్,గౌతమ్,వ్యాఖ్యాత రాకం సుమన్,నిర్వాహకులు దాసరి జనార్ధన్,యాస సన్నీ,నిఖిల్ బాబు క్రీడాకారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి ని విజయవంతం చేయండి



**– జిల్లా కలెక్టర్ ప్రావీణ్య..**

**హనుమకొండ ఏప్రిల్ 12(మనవార్త ప్రతినిధి):** ఏప్రిల్ 14 వ తేదీన భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతిని జిల్లాలో ఘనంగా నిర్వహించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య పిలుపునిచ్చారు. శనివారం హనుమకొండ కలెక్టర్ కార్యాలయం లో అంబేద్కర్ 134 వ జయంతి సభ గోడపత్రికలను జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ,అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, తదితరులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమీటీ చైర్మన్ అంకేశ్వరపు రాంచందర్ రావు, విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమీటీ సభ్యులు పుట్ట రవి, చుంచు రాజేందర్, యంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షులు, కమీటి వైస్ చైర్మన్ గద్దల సుకుమార్ మాదిగ, యంఎస్పి జిల్లా అధ్యక్షులు,కమిటి వైస్ చైర్మన్ బండారి సురేందర్ లు మాట్లాడుతూ హనుమకొండ పట్టణ సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహానికి ఉదయం 8:30 గంటలకు పూలమాలాంకరణ నిర్వహించి,అనంతరం అంబేద్కర్ భవన్ లో ఉదయం 9:00 గంటలకు జయంతి సభ నిర్వహించడం జరుగుతుందని జిల్లాలోని ప్రజలు, ప్రజాసంఘాలు,విద్యార్థి సంఘాల నాయకులు,కుల సంఘాల నాయకులు, ప్రజా స్వామిక వాధులు,అంబేద్కర్ వాధులు,విద్యార్థులు, మేధావులు, మహిళలు,కార్మికులు,కర్షకులు,అధికారులు సకాలంలో హాజరై అంబేద్కర్ 134 వ జయంతిని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్ వెల్ఫేర్ డి డి శ్రీలత,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## బాల్యవివాహాల నిర్మూలనకు చర్యలు చేపట్టండి



**హనుమకొండ ఏప్రిల్ 12(మనవార్త ప్రతినిధి):** బాల్య వివాహాల నిర్మూలనకు జిల్లా సంక్షేమ శాఖ అధికారులు, సిడిపివోలు పటిష్టమైన చర్యలు చేపట్టాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో రాష్ట్ర మహిళా, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, రాష్ట్ర మహిళా, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ కమిషనర్ కాంతి వెస్లీ లతో కలిసి ఉమ్మడి వరంగల్ జిల్లాలోని జిల్లా సంక్షేమ అధికారులు, సీడీపీవోలు, ఇతర అధికారులతో మహిళా, శిశు సంక్షేమ కార్యక్రమాల అమలు తీరు, తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి,మహిళా,శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ ములుగు జిల్లాలో మారుమూల గ్రామమైన రాయినిగూడెంలో పోషన్ పక్వాడ కార్యక్రమాన్ని అనితా రామచంద్రన్, కాంతి వెస్లీ లతో కలిసి ప్రారంభించినట్లు పేర్కొన్నారు. బాల్య వివాహాలు లేని రాష్ట్రంగా కృషి చేయాలి. పిల్లల్లో వైకల్య సమస్యలు ఉన్నట్లయితే వారిని గుర్తించాలన్నారు. పిల్లల్లో వైకల్య సమస్యలు ఉన్నాయా లేదా తెలుసుకునేందుకు క్లినికలుగా వైద్యుల ద్వారా గుర్తించే విధంగా తోడ్పాటు అందించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో తాగునీరు, టాయిలెట్స్, తదితర అన్ని సౌకర్యాలు ఉండేలా చూసుకోవాలన్నారు. సౌకర్యాలు లేని చోట్లా ఆరు నెలల్లో పూర్తి చేయాలన్నారు. 2025-26సంవత్సరానికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించి కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో ఏవైనా ఇబ్బందులు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల గురించి సీడీపీవోలు, జిల్లా సంక్షేమ అధికారులు సమీక్ష చేసి సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్కను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో రాష్ట్ర దివ్యాంగుల సంక్షేమ శాఖ డైరెక్టర్ శైలజ, వరంగల్ ఉమ్మడి జిల్లా సంక్షేమ అధికారులు, సిడిపివోలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ను విస్మరిస్తే దేశం విచ్చిన్నమవుతుంది



**జహీరాబాద్, ఏప్రిల్ 12 (మన వార్తా):** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ ను, ఆయన ఆలోచనా విధానాన్ని విస్మరిస్తే దేశం విచ్చిన్నమవుతుందని మాజీ ఎంపీ చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకట స్వామి అన్నారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం న్యాల్కల్ మండలం గంగ్వార్ కూడలి లో ఏర్పాటు చేసిన డాక్టర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో డాక్టర్ వివేక్ వెంకట స్వామి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సభలో ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన చట్టాలు అన్నివర్గాల ప్రజలకు సమాన హక్కులను, సమాన అవకాశాలను కల్పించే విధంగా ఉన్నాయని అన్నారు. అంబేద్కర్ దళితులకే పరిమితం కాదని, అన్ని వర్గాల పీడిత ప్రజల అభివృద్ధికి కృషి చేశారని, స్త్రీలకు సమాన హక్కులు కల్పించేందుకు పార్లమెంటులో హిందు కోడ్ బిల్లును ప్రవేశ పెట్టిన మహానుభావుడు అన్నారు. మహిళల హక్కుల సాధనలో భాగంగా తన న్యాయ శాఖ మంత్రి పదవికి రాజీనామా చేశారన్నారు. కొన్ని రాజకీయ పార్టీలు కుట్ర పూరితంగా రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ అందుకు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అనే నినాదంతో రాజ్యాంగ పరిరక్షణ కార్యక్రమాన్ని చేపట్టిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపి సురేశ్ శెట్కార్, తెలంగాణ సాంస్కృతిక సారథి ఛైర్మన్ వెన్నెల గద్దర్, మాజీ మంత్రి చంద్ర శేఖర్, అంబేద్కర్ అనుబంధ యువజన సంఘాల నాయకులు, ఆయా రాజకీయ నాయకులు, సామాజిక సంఘాల నాయకులు, అంబేద్కర్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.